RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 22 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-


Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551




# వామ్మో.. 48 డిగ్రీలు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి.
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రికార్డు స్థాయిలో 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి
- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది
- వచ్చే వారం రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం
- ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం బయటకు రావొద్దని సూచన

తెలుగు రాష్ట్రాల్లో రోళ్లు పగిలే ఎండలు..

రికార్డులు బద్దలు కొడుతున్న ఉష్ణోగ్రతలు..

హైయెస్ట్ రిపోర్ట్ చూస్తే మంటలే..



సమ్మర్ హీట్ నెక్స్ట్ లెవెల్‌కి చేరింది. బయటకొచ్చారా.. మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు సూర్యుడు. ఎండల ధాటికి తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నిప్పుల కొలిమిలా మారిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో రోళ్లు, రాళ్లు పగిలే ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు నరకం చూస్తున్నారు.

## తమిళనాడు చరిత్రలో ఇదొక టర్నింగ్ పాయింట్



- క్యాబినెట్ బెర్తులు దక్కడంపై కాంగ్రెస్
- తమిళనాడు ప్రభుత్వం క్యాబినెట్ విస్తరణ
- కాంగ్రెస్ నుంచి ఇద్దరికి అవకాశం
- తమ పార్టీ నేతలు అధికారం కోసం విశ్వాసం, అంకితభావంతో గత 59 ఏళ్లుగా పనిచేస్తున్నారన్న హస్తం పార్టీ





## పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దు నిద్ర

- సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తూ కేటీఆర్ లేఖ
- ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా
- రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదు
- ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయి

హైదరాబాద్

పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగమేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ - మిగతా3లో

# విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలి

## తెలంగాణలో కార్మికులకు శుభవార్త

### కనీస వేతనాలు భారీగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

- జూన్ 1 నుంచి అమల్లోకి పెంచిన వేతనాలు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించిన ప్రభుత్వం
- జోన్-1-కార్పొరేషన్లు, జోన్-2- మున్సిపాల్టీలు , జోన్-3 గ్రామీణం
- నైపుణ్యాలు పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నాం
- నైపుణ్యాలు పెంచుకుంటే విదేశాల్లో రూ.2లక్షల వరకు వేతనం ఉంటుంది
- ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులు వ్యర్థం
- జర్మనీ, జపాన్, సింగపూర్‌లలో ఎన్నో ఉద్యోగాలు ఉన్నాయి



హైదరాబాద్

రాష్ట్రంలో కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. కార్మికుల కనీస వేతనాల పెంపునకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదిక మేరకు తీసుకున్న నిర్ణయాలను రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. జూన్ 1 నుంచి పెంచిన వేతనాలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రాన్ని ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కనీస వేతన పెంపుపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం అన్ని వర్గాలతో - మిగతా3లో

## ఇరాన్‌పై దాడి చేయాలా.. శాంతి చర్చలా..?

- ట్రంప్, నెతన్యాహు మధ్య విభేదాలు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసిన సంగతి తెలిసిందే
- ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది
- శాంతి చర్చలు ఎటూ తేలడం లేదు.

# మందుబాబులకు బ్యాడ్‌న్యూస్

- భారీగా పెరగనున్న మద్యం ధరలు..
- తెలంగాణలోని మందుబాబులకు షాక్ తగలనుంది
- రాష్ట్రంలో మద్యం ధరలు భారీగా పెరగనున్నాయని సమాచారం
- జూన్ 2 తర్వాత దీనికి సంబంధించిన ప్రకటన ప్రభుత్వం నుంచి రావొచ్చని తెలుస్తోంది
- దీంతో మందుబాబులపై భారం పడనుంది
- బీర్ల ధరలు కూడా పెరగనున్నాయని తెలుస్తోంది
- అన్ని రకాల మద్యం ధరలు పెరగనున్నాయి



హైదరాబాద్

తెలంగాణలోని మందుబాబులకు షాకింగ్ న్యూస్. రాష్ట్రంలో మద్యం ధరలు భారీగా పెరగనున్నాయి. ఇప్పటికే ధరల పెంపుపై తుది నిర్ణయం తీసుకోగా.. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ధరల పెంపుకు సంబంధించి ఇప్పటికే కమిటీ ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. దీంతో పాటు మద్యం తయారీ కంపెనీల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో ధరలు పెంచక తప్పదని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో జూన్ 2 తర్వాత మద్యం ధరలు పెరగవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. దాదాపు 10 నుంచి 15 శాతం వరకు ధరలు పెరగవచ్చని చెబుతున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న వస్తోంది. దీంతో ఆ తర్వాత మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం ఝలక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. దాదాపు అన్ని రకాల మద్యం ధరలను పెంచేందుకు సిద్ధమవుతోంది. జూన్ 2 తర్వాత దీనికి సంబంధించిన ప్రకటన రావొచ్చని తెలుస్తోంది. మద్యం తయారీకి - మిగతా3లో




## 60 రోజుల్లో ఉద్యోగం తెచ్చుకోండి

- లేదంటే దేశం విడిచి వెళ్లండి..
- అమెరికాలో హెచ్1బి గండం
- అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వేలమంది భారతీయులు ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోతున్నారు
- అమెరికాలో ఎదగాలని ఆశలు పెట్టుకున్న ఎంతోమంది భారతీయులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు

# కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..

- మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం
- కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చింది
- కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..



హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు. నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని - మిగతా3లో

మహాన్ న్యూస్

# పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రమాదేవి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**నవోదయ సంఘం వృద్ధాశ్రమ వాసులు**

**వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో చీరలు, పండ్లు పంపిణీ**

**పంపిణీ చేసిన బిజెపి నాయకులు మరియు పీవీఆర్ అభిమానులు**

**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 21:** నిరంతరం ప్రజల్లోనే ఉంటూ, నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, సహ ధర్మచారినిగా నిరంతరం ఆయన వెన్నంటే ఉంటూ, కుటుంబ బాధ్యతతో పాటు రాజకీయ రంగంలో అడుగడుగున ఆయనను ప్రోత్సహిస్తూ, నిరంతరం ఆయన క్షేమాన్ని కోరుకునే సహధర్మచారిని రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని నవోదయ సేవా సంఘం వృద్ధాశ్రమంలో షాద్ నగర్ బిజెపి నాయకులు సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని మహిళలకు ఉచితంగా చీరలు, పురుషులకు పంచెలు, అరటిపళ్ళు పంపిణీ చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసులు మాట్లాడుతూ, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటారని, సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఎంతో ఆదర్శనీయమన్నారు. పేదలు, వృద్ధులు మరియు అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశీర్వదించారు. అలాగే వృద్ధులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి వివాహ వారోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, తమ పట్ల చూపుతున్న సేవాభావానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ , లష్కర్ నాయక్, పసుల నర్సింహ్మ యాదవ్,చేగు సుధాకర్ అప్ప,హాజీపల్లి ఉపసర్పంచ్ గంగాధర్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, కుడుముల బాల్ రాజ్,





కిట్టు యాదవ్, క్యామ మహేష్, కుమ్మరి మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, వనం శ్రీనివాస్, గణేష్ నాయక్, ప్రశాంత్ గౌడ్, కావలి ఆంజనేయులు, చెవుల బాస్కర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు....

# దేశవ్యాప్త కులగణన అమలులో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతే కొలమానం..

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ కుల గణన ప్రభుత్వ విధానమేనని, దేశ అభివృద్ధికి అది అడ్డంకి కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు స్వాగతార్హం ప్రధాని మోదీ చొరవ చూపకపోవడం వల్లే దేశవ్యాప్త కుల గణన ఇప్పటికీ అమలుకాలేదు.. తెలంగాణలో కుల గణన పూర్తయినా ఆశించిన ఫలితాలు ప్రజలకు అందడం లేదు దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ రాజ్యాధికార సమితి కుల గణనపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ బీసీ రాజ్యాధికార సమితి ప్రతినిధులు, వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ నాయకత్వంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు సురేశ్ మాట్లాడుతూ, "కుల గణన ప్రభుత్వ విధానం" అని, అలాగే "దేశ అభివృద్ధికి కుల గణన అడ్డంకి కాదని" సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు సామాజిక న్యాయ సాధనకు బలాన్ని చేకూర్చాయని అన్నారు. దేశవ్యాప్త కుల గణన అమలులో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతే అసలైన కొలమానం అని పేర్కొంటూ, ప్రధాని నరేంద్ర మోదీ ఈ అంశంపై తగిన చొరవ చూపకపోవడం వల్లే దేశంలో కుల గణన ఇప్పటికీ అమలుకాలేదని విమర్శించారు. ఆర్టికల్-370 రద్దు, త్రిపుల్ తలాక్ రద్దు, రామజన్మభూమి ఆలయ నిర్మాణం వంటి కీలక నిర్ణయాలు ప్రధానమంత్రి సంకల్పంతోనే అమలయ్యాయని గుర్తు చేస్తూ, బీసీ వర్గాలకు చెందిన నాయకుడిగా ఎదిగిన ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించడంలో ముందడుగు వేయకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అధికారంలోకి వస్తే కుల గణన నిర్వహిస్తామని అప్పటి ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ ప్రకటించారని, అలాగే 2017లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యసభలో 2021 జనగణనలో కుల గణన చేపడతామని చెప్పిన హామీలు అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. ఇటీవల కుల గణన నిర్వహించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడం, అనంతరం ప్రజాభిప్రాయం, ప్రతిపక్షాల ఒత్తిడి నేపథ్యంలో తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ప్రస్తుతం కొనసాగుతున్న జనాభా గణన ప్రక్రియలో బీసీల ప్రత్యేక కేటగిరీ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని, ఇది బీసీల ప్రాతినిధ్యం మరియు హక్కుల విషయంలో కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు కేంద్రం ముందుకొచ్చినప్పటికీ, కుల గణన లేకపోవడం వల్ల బీసీ మహిళలకు ఎస్సీ, ఎస్టీ మహిళల మాదిరిగా సబ్‌కోటా కల్పించే అంశం ఇప్పటికీ అనిశ్చితిలోనే ఉందన్నారు. బీసీ మహిళల రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.బీసీలకు చట్టసభల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశవ్యాప్త కుల గణన నిర్వహించి, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా ఏర్పాటు చేయాలని, బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అలాగే క్రిమిలేయర్ విధానాన్ని



పునఃసమీక్షించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని దాసు సురేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తై ఫలితాలు వెలువడినప్పటికీ, వాటి ఆధారంగా సామాజిక న్యాయం అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపించారు. కుల గణన ఫలితాలను ప్రామాణికంగా తీసుకుని బీసీ వర్గాలకు అవకాశాలు, ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల కేటాయింపులు, బడ్జెట్ నిధులు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి మహిళా విభాగం నాయకులు పోశాల సరస్వతి (సీఈఓ), మిరియాల శ్రీలత, పులిపాపుల జ్యోతి, కొత్తూరు శారదాదేవి, రోజా, మట్ట జయంతి, బెల్లంకొండ జ్యోతి, ఏ. వాణి, మేకల రజిత, మంజుల, బాల్ని లలిత, ధనలక్ష్మి, పుష్ప, అలాగే గ్యారా శ్రీనివాస్, సుధాకర్, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో.. 48 డిగ్రీలు!

సమ్మర్ హీట్ నెక్స్ట్ లెవెల్‌కి చేరింది. బయటకొచ్చారా.. మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు సూర్యుడు. ఎండల ధాటికి తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నిప్పుల కొలిమిలా మారిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో రోళ్ళు, రాళ్లు పగిలే ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు నరకం చూస్తున్నారు. రానున్న వారం రోజులపాటు ఇలానే ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అత్యవసరం అయితే ఇళ్ల నుంచిబయటకు రావొద్దని సూచిస్తున్నారు. వచ్చే వారం రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయిలో పెరుగుతుందని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు అలర్ట్ జారీ చేశారు.

**పిడుగురాళ్లలో గరిష్ఠ ఉష్ణోగ్రత 48.1 డిగ్రీలు**

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం వరకు ఎండ తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 మధ్య ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. గురువారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో గరిష్ఠ ఉష్ణోగ్రత 48.1 డిగ్రీలు నమోదైందని, 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు దాటినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 28 జిల్లాలకుగాను 20 జిల్లాల పరిధిలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో 26, ప్రకాశం 23, కృష్ణా 22, ఏలూరు 21, బాపట్ల 20, ఎన్టీఆర్ 15, గుంటూరు 14, మార్కాపురం 11 మండలాల్లో ఎండ ఉధృతి ఎక్కువగా చూపిందని పేర్కొన్నారు. తెలంగాణలో 45 డిగ్రీలు ఉష్ణోగ్రతలు దాటాయి.. ఖమ్మం జిల్లా ఏదూళ్ల బయ్యారంలో 46.2 డిగ్రీలు, రామగుండంలో 44.6, నిజామాబాద్‌లో 44.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. రానున్న 5 రోజులు తెలంగాణలో నిప్పుల వర్షమేనని జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**ఏపీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ హెచ్చరికలు**

అలాగే శుక్రవారం(22-05-2026) 15 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 219 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.

వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతల నమోదైయ్యే మండలాల పూర్తి వివరాలు : ఈ లింక్‌ను క్లిక్ చేయండి..

రాబోవు రెండు రోజులు క్రింద విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉన్నట్లు ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు

**మే 22 శుక్రవారం**

అల్లూరి సీతారామరాజు, పోలవరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 - 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

కాకినాడ,నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 43- 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, విశాఖ పట్నం, అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40 -- 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

**మే 23 శనివారం**

పోలవరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 -- 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. కాకినాడ, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44- 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. శ్రీకాకాళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40 -- 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. గురువారం పల్నాడు(జి) పిడుగురాళ్లలో 48.1డిగ్రీలు, బాపట్ల(జి) వేటపాలెం, కృష్ణా(జి) నందివాడ 47.6, ఎన్టీఆర్ (జి) తొర్రగుడిపాడు, ప్రకాశం(జి) అద్దంకిలో 47.4, ఏలూరు(జి) అల్లిపల్లిలో 47.3, మార్కాపురం(జి) నందనమారెళ్లలో 46.6, పోలవరం(జి) కూనవరంలో 46.5, నెల్లూరు(జి) కావలిలో 46.4, గుంటూరు(జి) తెనాలిలో 46, తూర్పుగోదావరి(జి) బ్రహ్మణగూడెంలో 45.8, పశ్చిమ గోదావరి(జి) తాడేపల్లిలో 45.5, విశాఖ(జి) ములగాడలో 45.2, అనకాపల్లి(జి) మాకవరపాలెం, కోనసీమ(జి) రామచంద్రాపురం, తిరుపతి(జి) బోనుపల్లెలో 45.1, కాకినాడ(జి) కందరాడ, విజయనగరం(జి) గుర్లలో 45 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మరోవైపు ఉపరితల ఆవర్తన ప్రభావంతో అల్లూరి, పోలవరం, నెల్లూరు రాయలసీమలో

## రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 35వ వర్ధంతి కార్యక్రమాన్ని కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం రోజున రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలోకథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య గారు మాట్లాడుతూ 40 ఏళ్ల వయస్సులోని దేశ రాజకీయాల్లో చారిత్రాత్మకంగా లోక్ సభ స్థానాల్లో 414 స్థానాలు గెలుచుకొని ఆ భారీ ప్రజా ఆదరణను రాజకీయ కోణంలో కాకుండా దేశ ప్రగతి నిర్మాణానికి వినియోగించారు ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్ వంటి సంస్థలకు ప్రోత్సాహం అందించడంతో భారత ప్రపంచ స్థాయిలో ఎదిగింది, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, బలోపేతం చేయడంతో సాంకేతిక ఎదుగుదలకు పునాదులు వేశారు, యువతకు నాణ్యమైన విద్యను అందించాలని రాజీవ్ గాంధీ గారు ప్రత్యేకంగా కృషి చేశారు ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ స్థాపనతో ఉన్నత విద్యను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో జవహర్ లాల్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించారు ఇప్పుడు దేశవ్యాప్తంగా అనేక పేద మధ్య తరగతి విద్యార్థులు కూడిన నాణ్యమైన విద్యను ొందుతున్నారంటే దానికి కారణం ముందు చూపు గా రాజీవ్ గాంధీ గారి కృషి యే ముఖ్య కారణమని చెప్పొచ్చు యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని ముఖ్య ఉద్దేశంతో ఇరవై ఒక్క సంవత్సరంలుగా వున్నా ఓటు ను నుండి 18 సంవత్సరాల నుండే ఓటు హక్కును వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంటూ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు, మహిళలు ఎస్సీలు ఎస్టీలు బీసీలు రాజకీయంలో రాణించాలని ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేసింది, మీరు మన వాడుతున్న ముందు చుపుతో పునాది బాటలు వేశారని ఈ సందర్భంగా ఆయన చేశారు, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు న్యావానంది శేఖర్ తక్కలపల్లి సర్పంచ్ రాజాగంగారం కథలాపూర్ ఉప సర్పంచ్ చేటపెల్లి ప్రసాద్ మ్యాధారవేని రాజు యండి ముబిన్ అంగ మహేష్ పిడుగు తిరుపతి రెడ్డి రిక్కల తిరుపతి రెడ్డి బాపురపు దేవేందర్ ఎండి మొయినోద్దీన్ అలాగే పలువురు కాంగ్రెస్ నాయకులు అంగ మహేష్ ఎండి నసీర్, అలాగే పలువురు మండల మరియు గ్రామస్థాయిలలో ఆయా శాఖలనుఫలహోదాలు కలిగిన సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 60 రోజుల్లో ఉద్యోగం తెచ్చుకోండి..

మెటా, అమెజాన్ సహా అనేక టెక్ కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని కంపెనీల్లోనూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నారు. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో భారతీయులు కూడా ఉన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వేలమంది భారతీయులు ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఇప్పుడు వారి సమస్య ఉద్యోగమే కాదు.. అమెరికా ఆవాసం కూడా. ఎందుకంటే ఉద్యోగాలు కోల్పోయిన వారు దేశంలో చట్టబద్ధంగా ఉండేందుకు ఉన్న హక్కును కోల్పోతారు. ఉద్యోగం లేకుంటే హెచ్1బీ వీసా రద్దవుతుంది. ఇదే జరిగితే వేలాది మంది భారతీయుల డాలర్ డ్రీమ్స్ చెదిరిపోతాయి. అమెరికాలో ఎదగాలని ఆశలు పెట్టుకున్న ఎంతోమంది భారతీయులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. ఇటీవల అమెజాన్, మెటా, ఒరాకిల్ వంటి అనేక సంస్థలు వరుసగా ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. ఇలా జాబ్ కోల్పోయిన వారి హెచ్1బీ వీసా స్టేటస్ రద్దవుతుంది. అయితే, వీరికి అక్కడి నిబంధనల ప్రకారం.. హెచ్1బీ వీసా హక్కు తిరిగి పొందాలంటే ఉద్యోగం కోల్పోయిన వారు 60 రోజుల్లోగా తిరిగి ఉద్యోగం పొందాలి. ఇది గ్రేస్ పీరియడ్. ఈ కాలంలోపు ఉద్యోగం పొంది స్పాన్సర్‌షిప్ పొందితేనే అమెరికాలో ఉండటానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ 60 రోజుల్లో ఉద్యోగం పొందకపోతే అలాంటివారిని గుర్తించి, బలవంతంగానైనా అమెరికా నుంచి పంపించి వేస్తారు. ప్రస్తుతం లేఆఫ్స్ వల్ల భారతీయులు లక్షలాదిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది ఏళ్ళుగా అక్కడ పని చేస్తున్నారు. కొందరు ఇంటి కోసం లోన్లు తీసుకున్నారు. పిల్లల్ని అక్కడే చదివిస్తున్నారు. పర్మినెంట్ నివాసం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో అక్కడ ఉద్యోగాలు కోల్పోతుండటం తీవ్రంగా కలవరపెడుతోంది. అయితే, ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారు మరికొంతకాలం అమెరికాలో ఉండి ఉద్యోగం వెతుక్కునేందుకు వీలుగా ప్రస్తుతం తాత్కాలికంగా బీ--2 విజిటర్ వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో ఈ వీసాల కోసం దరఖాస్తులు భారీగా పెరిగిపోయాయి. ఈ వీసాలు పొందితే అమెరికాలో మరో ఆరు నెలలపాటు ఉండే అవకాశం దొరుకుతుంది. కానీ, దీనివల్ల కూడా అక్కడ అనేక న్యాయపరమైన చిక్కులు ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ వీసాలు పొందడం కూడా కష్టంగా మారుతోంది. ఇందుకోసం అనేక డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. అమెరికాలోని కంపెనీల్లో ఈ ఏడాదిలోనే 1,10,000 మంది ఉద్యోగాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి.

## ఇరాన్‌పై దాడి చేయాలా.. శాంతి చర్చలా..?

ఇరాన్‌పై దాడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య విబేధాలు వచ్చినట్లు కనిపిస్తోంది. తాజాగా ఇద్దరిమధ్యా జరిగిన ఫోన్ సంభాషణలో పరస్పరం విబేధించుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. శాంతి చర్చలు ఎటూ తేలడం లేదు. ఈ నేపథ్యంలో మళ్లీ దాడి చేసే అంశాన్ని అమెరికా పరిశీలిస్తోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇరాన్‌పై రాబోయే రోజుల్లో ఎలా వ్యవహరించాలి అనే అంశంపై ట్రంప్, నెతన్యాహు చర్చించారు. వారు ఇద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. అయితే, ఇరాన్‌తో వ్యవహరించాల్సిన అంశంలో ఇద్దరూ పరస్పర అభిప్రాయాల్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై త్వరగా యుద్ధాన్ని ప్రారంభించాలని నెతన్యాహు డిమాండ్ చేశారు. కానీ, కొంతకాలం వేచి చూద్దామని ట్రంప్ అన్నారు. ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు సాగుతున్నందున కొంతకాలంపాటు దౌత్యపరమైన చర్చలకు అవకాశం ఇద్దామని ట్రంప్ అన్నారు. ఈ నిర్ణయాన్ని నెతన్యాహు వ్యతిరేకించారు. ఇరాన్‌పై సైనిక ఒత్తిడి తేవాలని నెతన్యాహు కోరారు. ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసి, ఆ దేశ సైన్యాన్ని ఇంకా బలహీన పర్చాలని, ఇరాన్‌లోని కీలక నిర్మాణాలపై దాడులు చేసి ధ్వంసం చేయాలని ట్రంప్‌నకు నెతన్యాము సూచించారు. దీనివల్ల ఇరాన్‌ను ఇంకా ఒత్తిడిలోకి నెట్టవచ్చని అభిప్రాయపడ్డారు. కానీ, ఈ ప్రతిపాదనను ట్రంప్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చర్చలు కీలక దశకు చేరుకున్నాయని, ఇలాంటి దశలో దాడులు చేయలేమని, త్వరలోనే చర్చల ద్వారా ఒక పరిష్కారం లభిస్తుందని ట్రంప్ భావిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధంగానే ఉందన్నారు. కానీ, చర్చలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ట్రంప్ నెతన్యాహుతో చెప్పారు. ప్రస్తుతం ఖతార్, పాకిస్తాన్‌లు ఇరాన్‌తో మధ్యవర్తిత్వం వహిస్తూ సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రతిపాదనలకు ఇరాన్ త్వరలోనే అంగీకరిస్తుందని భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్ నిర్ణయంపై నెతన్యాహు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలోనే నెతన్యాహు అమెరికాలో పర్యటించబోతున్నట్లు తెలుస్తోంది.


# వి ఓ ఏ ల సమ్మెకు మద్దతు తెలిపిన బీజేపీ నేత వీరేందర్ గౌడ్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 21** మహేశ్వరం మండల పరిధిలో తమ న్యాయం అయిన డిమాండ్లను పరిష్కరించాలని వి ఓ ఏ లు చేపట్టిన సమ్మెకు మద్దతుగా బీజేపీ నాయకులు తుళ్ళ వీరేందర్ గౌడ్ మద్దతు తెలిపారు. గత ఇరవై సంవత్సరాల క్రితం ఎన్ డి ఏ ప్రభుత్వం అయిన బీజేపీ టీడీపీ హయాంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలల్లో పొదుపు చేసువాడం అలవాటు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అన్నారు.వి ఓ ఏ ల సమస్యలపై మాట్లాడుతూ మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో ఇరవై అయిదు రకాల పనులు చేసే వి ఓ ఏ లను పట్టించు కొక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి పరకాష్ట అన్నారు. అయిదు వేల జీతం తీసుకొని ఇన్ని విధాలా పనులు చేయడం వారి గొప్పతనం గా చెప్పాలి అన్నారు. ఇంత తక్కువ జీతం తో కాలం గడుపుతున్న వారి కుటుంబం అవసరాలు తీరుతాయా మనం ఒకసారి ఆలోచించాలి. మంత్రి సీతక్క హామీ ఇచ్చినట్టు గానే వీరి న్యాయం అయిన డిమాండ్ లను అమలు చేయాలి. ఒక్కరికి ఇరవై ఆరు వేల నెలవారీ జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన మహిళలను ఏకం చేసి వారి ని పొదుపు దిశగా మరల్చి వారి ఉన్నతికి దోహద పడుతున్న వి ఓ ఏ లను విస్మరించడం చాలా ఘోరం అన్నారు వి ఓ ఏ ల న్యాయమైన డిమాండ్ లకు మద్దతుగా బీజేపీ ఉంటుంది అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి లేకుంటే బీజేపీ తరపున వారికీ మద్దతుగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వి ఓ ఏ ల మండల అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ మాకు మా సమ్మెకు మద్దతుగా బీజేపీ నేతలు రావడం హర్షించదగిన పరిణామం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకొని మాకు న్యాయం చేయాలి అని




కోరారు. మా డిమాండ్ లను పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు మాకు మద్దతుగా ప్రతి రాజకీయ పార్టీ ముందుకు రావాలని కోరారు. వి ఓ ఏ లకు మద్దతుగా స్థానిక బీజేపీ నాయకులు పొటర్ల సుదర్శన్ యాదవ్ బీజేవైఎం నాయకులు శ్రవణ్ కుమార్ దుర్గా ప్రసాద్ కాసాని ఆనంద్ గౌడ్ మిద్దె చెన్నారెడ్డి పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరమ్** నేడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ భారత మాజీ ప్రధానమంత్రి వర్యులు యువ నాయకులు వీరి యొక్క జననము, 20,8,1944, ఆ రోజున జన్మించినాడు వీరి యొక్క మరణం, 21,5,9191, ఆ రోజున వీరు మరణించినారు వీరు ఇందిరా గాంధీ ఫెరోజ్ ఖాన్ దంపతులకు పెద్ద కొడుకు భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుండి మూడవవాడు 1984 అక్టోబర్ 31న తల్లి శ్రీమతి ఇందిరా గాంధీ మరణం తరువాత ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ గారు 1989 డిసెంబర్ 2న సాధారణ ఎన్నికలలో పరాజయం పొంది రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేసినడు 40 సంవత్సరముల వయస్సులో ప్రధానమంత్రిగా ఆయన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవిని నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్ టి టి ఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించినాడు ఇతని వర్ధంతి రోజు అయినా మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారు ఆరవ ప్రధానమంత్రి పదవీకాలం 1984 నుండి 1989 వరకు వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననము, 20,8,1944, వీరు ముంబైలో జన్మించినాడు ఇది భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్రం వీరి యొక్క మరణము, 21,5,1991, శ్రీపెరంబుదూర్ తమిళనాడు రాష్ట్రం రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి సోనియా గాంధీ బంధువులు నెహ్రూ గాంధీ కుటుంబం సంతానం ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ నివాసము న్యూఢిల్లీ మతం హిందూ తొలినాటి జీవితం,20,8,1944, న్యూఢిల్లీలో జన్మించినాడు రాజీవ్ గాంధీ ఢిల్లీలోని డాన్ బాస్కో స్కూల్లో చదువుకున్నాడు అతను లండన్ లోని ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో మెకానికల్ ఇంజనీరు చదివినాడు 1968 లో సోనియా గాంధీని వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు సంతానం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రాజకీయ జీవితం రాజీవ్ గాంధీ కి రాజకీయాలపై ఆసక్తి లేదు అతను విమాన పైలట్ గా పనిచేసేవాడు కానీ 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో అకాల మరణం తర్వాత ఆయన రాజీవ్ గాంధీ తన తల్లి శ్రీమతి సోనియాగాంధీకి మద్దతుగా 1981లో రాజకీయానికి ప్రవేశించాడు పిదప 1983లో అతను ఉత్తరప్రదేశ్ నుండి అమేథి లోక్ సభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు 1984 అక్టోబర్ 31న ప్రధానమంత్రి ఇందిరా గాంధీని ఆమె అంగరక్షకులు హత్య చేయడం జరిగింది హత్యకు గురయ్యారు అతడు 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రిగా పదవిని చేపట్టాడు తదుపరి జనరల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నాడు ప్రధానమంత్రిగా కొనసాగాడు 1985 లో ముంబైలో జరిగిన ఏఐసీసీ సర్వసభ్య సమావేశంలో రాజీవ్ గాంధీ సందేశ్ యాత్ర ను ప్రకటించినడు అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్లను దేశవ్యాప్తంగా నడిపించింది రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిసిసిలు పార్టీ నాయకులు కలిసి ముంబై నుండి కాశ్మీర్ నుండి కన్యాకుమారి ఈశాన్య ప్రాంతం నుండి 4 పర్యటనలు చేశారు మూడు నాలుగు నెలలకు పైగా సాగిన ఈ యాత్ర ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ముగిసింది ప్రధానమంత్రి గా రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆధునీకరణ ఉద్దీకరణ పై దృష్టి సారించి కంప్యూటర్లు టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు రాజీవ్ గాంధీని భారత దేశంలో సమాచార విప్లవ పితగా పితామహుడుగా పరిగణిస్తారు దేశంలో టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించినాడు శ్రీలంక సోవియట్ యూనియన్ లో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు స్థానిక పరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశాడు రాజీవ్ గాంధీ ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికలలో ఓటు హక్కు కల్పించినాడు మరణం 1991 మే 21న రాజీవ్ గాంధీ తమిళనాడులోని శ్రీ పరంబత్తూర్ ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు ఒక ఆత్మహృతి బాంబు దాడిలో హత్యకు గురయ్యాడు భారతదేశానికి ఆధునిక చరిత్ర రాజీవ్ గాంధీ ఒక ముఖ్యమైన వ్యక్తి ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన పాత్ర గుర్తించుకోవడం జరుగుతుంది మరి ఇంత మంచి యువకుడు భారతదేశాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీరు చూపిన బాటలోని ప్రస్తుతం భారత యువత నడుస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను బాధిస్తున్నాను మీ యొక్క అకాల మరణానికి మీ యొక్క ఆత్మహత్య దాడికి మరొక్కసారి శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, మీరు ఏ లోకంలో ఉన్న మీ అమ్మగారు స్వర్గీయ ఇందిరాగాంధీతో పాటే వారిగే రాజీవ్ గాంధీ గారు కూడా ఉంటారని మరియు మీరు ఇద్దరు కూడా మన భారతదేశం కోసం మన భారతదేశ యువతి యువకుల కోసం మన భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లోనే నంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దిన రాజీవ్ గాంధీ గారికి మరొక్కసారి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ మీ కర్నాటి

## బిపిన్ చంద్రపాల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

బిపిన్ చంద్ర పాల్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ బిపిన్ చంద్రపాల్ గారి వర్ధంతి సందర్భంగా సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు లాల్ బాల్ పాల్ త్రయంలో మూడవ వాడు 1905లో బెంగాల్ విభజన కు వ్యతిరేకంగా పోరాడాడు జాతీయోద్యమ పత్రిక బంతే మాతరం ను మొదలు పెట్టాడు ఆ పత్రికలో అరబింద వ్రాసిన వ్యాసానికి సంబంధించిన కేసులో వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వనందున ఆరు మాసాలు జైలు శిక్ష అనుభవించినాడు తెలుగువారితో సహా ఎందరో భారతీయులను స్వాతంత్ర సమరంలో ఉత్తేజితులను చేశాడు ఆపై గాంధీ సారధ్యాన్ని ఆయన సిద్ధాంతాలకు ముఖ్యంగా ఖిలాఫత్ వంటి పోరాటాలలో ఆధ్యాత్మికతను మతము స్వాతంత్ర పోరాటాలకు లంకె పెట్టడానికి వ్యతిరేకించాడు బ్రాహ్మణ సమాజంలో సభ్యుడైన పాల్ ఒక వితంతుని వివాహం చేసుకున్నాడు వీరి యొక్క జననము, 7,11,1858, జన్మించినాడు పాయల్ షబీగని నైలెట్ జిల్లా బెంగాల్ రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా వీరి మరణం, 20,5,1932, అప్పటికి వయస్సు 73 సంవత్సరములు కలకత్తాలో మరణించినాడు జాతీయత బ్రిటిష్ ఇండియన్ కళాశాల కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తి రాజకీయ నాయకుడు రచయిత భారత స్వాతంత్రోద్యమ నాయకుడు సంఘసంస్కర్త బ్రాహ్మణ సమాజం రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం జీవిత విశేషాలు బిపిన్ చంద్రపాల్ 1858 లో నవంబర్ 11న నాటి బెంగాల్లోని నేటి బాంగ్లాదేశ్ లో సిల్హాట్ లో జన్మించినాడు బ్రాహ్మణ సమాజం లో చేరి ఆ సిద్ధాంతాలను ప్రచారం చేశాడు ప్రజలను ఉత్తేజపరిచే ఉపన్యాసాలను ఇచ్చేవాడు వందేమాతరం ఉద్యమ వ్యాప్తిలో భాగంగా రాజమండ్రిలో ఈయన ప్రసంగించిన ప్రాంతాన్ని పాల్ చౌక్ అని పిలుస్తారు మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాల ఈయన ఉపన్యాసాలు ప్రభావంతోనే ఏర్పాటు చేయబడింది ట్రిబునల్ న్యూ ఇండియా వందేమాతరం మొదలైన పత్రికల్లో ఈయన రచనలు ఎన్నో ప్రచురించబడ్డాయి ఆనాటి రాజకీయాలలో ప్రధాన పాత్రధారులైన లాలా లజపతిరాయ్ బాలగంగాధర్ తిలక్ బిపిన్ చంద్రపాల్ అనే నాయకత్వాన్ని లాల్బాల్ పాల్ అనే గౌరవంగా పిలిచేవారు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## కర్నాటి మనోహర్ ని కలిసిన అల్ ఇండియా వెవర్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కర్నాటి కళా కాంప్లెక్స్ లో కర్నాటి మనోహర్ అన్నగారిని కలిసిన కోర్ కమిటీ సభ్యులు మరియు తెలంగాణ అధ్యక్షులు భాష బత్తిని రాజేశం గారి ఆధ్వర్యంలో మరియు ,ా×ఔఖీ, ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ వీరిద్దరి యొక్క ఆధ్వర్యంలో పెద్దలు గౌరవనీయులు తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్ మరియు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ గౌరవ అధ్యక్షులు మరియు, తెలంగాణ బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి మనోహర్ గారిని వారి యొక్క స్వగృహంలో కర్నాటి కళా కాంప్లెక్స్ లో కలవడం జరిగింది మా యొక్క కలయిక చాలా ఆనందాన్ని ఆప్యాయతను పంచుకోవడం జరిగింది అన్నగారితో మరియు అన్నగారిని కలవడం అంటే మేము అందరం కూడా హర్షిస్తున్నాము గర్విస్తున్నాము ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాము అభినందనలు తెలుపుతా ఉన్నాము ఎందుకనగా అన్నగారి యొక్క వయసు ప్రస్తుతం 71 సంవత్సరములు ఈ వయసులో కూడా కర్నాటి మనోహర్ అన్నగారు బీసీ సమాజం కోసం తెలంగాణ పద్మశాలి సమాజం కోసం తెలంగాణ నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం చేయూతనిస్తూ 24/7 సేవలందిస్తూ మరియు గౌరవ పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి యొక్క ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి , దీజ×ఖీ, తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ అందరికీ అందుబాటులో ఉంటూ అన్నగారు కర్నాటి మనోహర్ గారిని ఈరోజు వారి ఇంటిలో మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది మరియు అన్నగారి యొక్క ఆదిత్యమును స్వీకరించి మేమందరం కూడా అన్నగారి ఇంటిలో హర్షధ్వనాల మధ్య ఆనందాల మధ్య భోజనాలు ఆరగించడం జరిగింది మరియు అన్నగారితో పాటు వారి యొక్క ఏకైక కుమారుడు యువ నాయకుడు కల్వకుంట్ల కవిత గారికి ఒక కుడి భుజంగా ఒక నమ్మకస్తునిగా నడుచుకుంటున్న కర్నాటి చంద్రకాంత్ గారిని కలవడం జరిగింది. మరియు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు, అందరం కూడా అన్నగారిని కలవడం సంతోషం వ్యక్త పరుస్తా ఉన్నాం మరియు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారి యొక్క వివరములు తెలియపరుస్తా ఉన్నాము ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు, పెద్దలు రాపోలు జగన్, భాషా బత్తిని రాజేశం, చోళ రాజేశ్వర్, గడ్డం వెంకన్న, గవ్వల శంకర్, చెరుకు స్వామి ఎల్బీనగర్ చేనేత సంఘం అధ్యక్షులు, మరియు మేమందరం కూడా అన్నగారికి మరియు వారి యొక్క కుమారుడు యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్ గారికి ఇద్దరికీ మా యొక్క చేనేత శాలువాతో సత్కరించడం జరిగింది అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అన్నగారి అభిమానిగా ఎల్బీనగర్ చేనేత సంఘం నాయకుడిగా చెరుకు స్వామిని తెలియపరుస్తా ఉన్నాను జై బీసీ జై జై బీసీ జై పద్మశాలి మార్కండేయ వంశీకులం కొండా లక్ష్మణ్

## శుక్రవారం నిర్వహించే ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి.



**మహాన్ న్యూస్ రంగారెడ్డి జిల్లా బ్యూరో మే 21:.** పభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్మయి గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ చేసిన ఎన్ఎస్ఐ మాజీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పంతులు సాయికుమార్ పటేల్.



**మ హన్ న్యూస్ మే 21 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** నేడు భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్ట ఇందిరాగాంధీ చౌరస్తాలో ఎన్ ఎస్ ఐ మాజీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పంతులు సాయికుమార్ పటేల్ ఆధ్వర్యంలో రాజీవ్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది అలాగే ప్రస్తుతం ఎండల తీవ్రత ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దహాన్ని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ స్థానికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బోడ అశోక్, చంద్రశేఖర్, ప్రభాకర్, రమాకాంత్, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి

: గాంధీ భవన్‌లో నివాళులర్పించిన గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి



**మహాన్ న్యూస్,దుబ్బాక,మే 21:** భారత మాజీ ప్రధానమంత్రి, 'భారతరత్న' స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం (గాంధీ భవన్)లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశాన్ని సాంకేతిక రంగాన అగ్రగామిగా నిలిపేందుకు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి రాజకీయ భాగస్వామ్యం పెంచేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆధునిక భారతదేశ...

## వరి కొయ్యలను కాల్చవద్దు

ఎస్సై కిరణ్



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** రైతులు వరి పొలం కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చవద్దని కథలాపూర్ ఎస్సై కిరణ్ పేర్కొన్నారు గురువారం కథలాపూర్ మండలంలోని పరిసర గ్రామాల్లో ఆయన పర్యటించారు. పలువురు రైతులు వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో విద్యుత్ మోటార్ల వైరు డ్రిప్ పరికరాలు కాలిపోయే ప్రమాదం ఉందన్నారు వరికోయ్యలను అందులోనే కలియ దున్నితే భూమి సారవంతం అవుతుందని తెలిపారు.

మహాన్ న్యూస్

## ప్రిన్సిపాల్ సెక్రెటరీ గృహ నిర్మాణ శాఖ అధికారికి మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే.



మహన్ న్యూస్ మే (20) నిర్మల్ జిల్లా హైదరాబాద్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో గురువారం నాడు మున్సిపల్ సెక్రెటరీ గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ.ముధోల్ నియోజకవర్గం లో కొందరి కీ అసలే ఇండ్లు లేకున్నా పూరి గుడిసెలో ఉన్న రేకుల ఇండ్ల లో ఉన్న. కిరాయి ఇంట్లో ఉన్న వారికి నా1 లిస్టు లో వచ్చే బదులు నా3 లో వచ్చింది. నా3 లో రావటం వలన ఇందిరమ్మా ఇండ్లు మంజూరు కావటం లో ఇబ్బంది అవుతుంది అని. మరోసారి సర్వే చేసి. అర్హులు ఉన్న వారికి నా1 లిస్టు లోకి తేవాలని కోరటం జరిగింది. కొన్ని సాంకేతిక సమస్యలు వస్తునందు వల్ల ఫోటో కాప్చర్ ఇబ్బంది అవుతుంది వాటిని సారి చేయాలనీ ప్రత్యేకంగా భైంసా మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో 30 ఇందిరామ్మా ఇండ్లకు ఫోటో కాప్చర్ కావటం లేదు లబ్ది దారులకు బిల్లు రావటం లో ఆలస్యం జరుగుతుంది. నియోజకవర్గం లో ని ఇతర గ్రామాల్లో కూడా ఇటువంటి కొన్ని సమస్యలు ఉన్నవి వాటిని సరి చేయాలనీ కోరటం జరిగింది. ఈ విషయం పై వీణ . ాణ హోసింగ్ నిర్మల్ కు మాట్లాడటం జరిగింది.

## భారత్ ప్రధాని మాజీ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**మహన్ న్యూస్ మే ( 20) నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం.** తెలంగాణ రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం. నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ నియోజక వర్గం వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం.ముదోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి ఆదేశానుసారం భైంసా డివిజనల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ సాంకేతిక విప్లవశీ ద్వారా భారతదేశన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బశెట్టి రాజన్న. ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్. అహ్మద్.రమేష్ మాశెట్టి వార్. మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి.మాజీ సర్పంచ్ మధు సుధన్ రెడ్డి. చోండి రాజేశ్వర్ .మాజీ సర్పంచ్ సాహెబ్ రావు. హైమద్ ఖాన్. షేక్ ఫరూక్. అబ్దుల్ హాజర్. సాబీర్. సోమాజి. మాజీద్ చౌదరి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

## కుర్చీ తాత కి కన్నీటి వీడ్కోలు మీ కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు హైదరాబాద్ కృష్ణ పార్క్ లో గుండెపోటుతో ఫేమస్ కుర్చీ తాతగారు గుండెపోటుతో మరణించడం చాలా బాధాకర విషయం ఎందుకనగా ఎవరినైనా నిలబెట్టి ఎదిరించి మాట్లాడే మహమ్మద్ భాష అలియాస్ కాలాపాషాగా పిలువబడు కుర్చీ తాతగారు అందరికి సుపరిచితులు నేడు వీరి యొక్క మరణం యావత్తు హైదరాబాదులో ఉన్నటువంటి కుర్చీ తాత గారి ప్రియులకు ఆత్మీయులకు మరియు కృష్ణ కాంత్ పార్కు నందు వాకింగ్ చేసే ప్రతి వాకర్లకు కూడా కుర్చీ తాత పరిచయస్తులు మరియు ఎంతో చురుకైన మాటలతో కత్తిలాంటి మాటలతో సూర్ కత్తిలాంటి మాటలతో ఎవరినైనా ఎదిరించి మాట్లాడే కుర్చీ తాతగారు ఈరోజు మరణించాడని తెలిసి జీర్ణించుకోలేకపోతున్నాను తాతగారు మీరు ఏ లోకంలో ఉన్న మీ యొక్క ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు, మరియు కుర్చీ తాత గారి అభిమానిగా కర్నాటి మనోహర్ గా పద్మశాలి బిడ్డగా బీసీ బిడ్డగా మరొక్కసారి కుర్చీ తాత గారికి నా యొక్క కన్నీటి వీడ్కోలు పలుకుతూ కర్నాటి మనోహర్

## కుబీర్ తాసిల్దార్ ఎంపీడీవో కు ఐకెపి వివో ఏ ల సమ్మె వినతిపత్రం అందజేశారు.



**మహన్ న్యూస్ మే (20) నిర్మల్ జిల్లా కుబీర్ మండల్.**కుబీర్ మండలంలోని ఐకెపి వివోఏ లు ఈనెల 21 శుక్రవారం నుంచి తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివో ఏ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. గురువారం నాడు కుబీర్ తాసిల్దార్ శ్రీదేవి. ఇంచార్జ్ ఎంపీడీవో భీమేష్ కు 21 తేదీ శుక్రవారం నుంచి నిరవధిక సమ్మె నోటీసు అందజేశారు. ఐకెపి వివో ఏ లు మాట్లాడుతూ నెలకు 20వేలు జీతం ఇవ్వాలని. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని.వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలి అన్నారు.వివోఏల సమస్యలు పరిష్కరించే వరకు నిధులకు హాజరుకామని అన్నారు

## కర్నాటి మనోహర్ గారి ఇంటి ముందు ఉన్నటువంటి వేప చెట్టు లో అమ్మవారిని దర్శించుకోండి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈ యొక్క వేప చెట్టు సుమారు 160 సంవత్సరాల క్రితం మా తాతగారు స్వర్గీయ సాలె లక్ష్మన్న గారు వారి యొక్క సువర్ణ హస్తములచే నాటినటువంటి ఈ యొక్క వృక్షం ప్రస్తుతం దీని యొక్క వయస్సు 160 సంవత్సరములు నేను ఇంత కరెక్టుగా చెప్పడానికి గల కారణం మా తాతగారు స్వర్గీయ సాలె లక్ష్మన్న గారు చనిపోయిన రోజు మరియు ఆ యొక్క సంవత్సరం మీ ముందు తెలియపరుస్తా ఉన్నాను మా తాతగారు స్వర్గీయ సాలే లక్ష్మన్న తారను నామ సంవత్సరం లో మరణించడం జరిగింది. మరియు ఈ యొక్క దారుణ నామ సంవత్సరం ప్రస్తుతం మేము ఈరోజు మా యొక్క వియ్యంకుడు భారత సుభాష్ గారు వారు కూడా మహా పండితుడు వారు లెక్కచేసి ఈరోజు నాకు తెలియపరచడం జరిగింది తార నామ సంవత్సరం ప్రస్తుతం 82 సంవత్సరములు అయిత ఉంది మరియు మా తాతగారు స్వర్గీయ సాలె లక్ష్మన్న గారు మరణించిన తారణ నామ సంవత్సరం ఆ రోజున మరణించడం జరిగింది. మరియు మా యొక్క తాతగారు మరణించే రోజు వరకు వారి యొక్క వయస్సు 80 సంవత్సరములు మరియు ఈ యొక్క తారన నామ సంవత్సరం 82 సంవత్సరములు ఈ రెండు కలిపితే 162 సంవత్సరములు మరియు ఆ యొక్క వేప చెట్టు కొన్ని వేల పక్షులకు కొన్ని లక్షల పక్షులకు నీడనిచ్చి కాపాడుతున్న నా చెట్టుకు నమస్సుమాంజలు తెలియపరుస్తూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం హౌస్ నెంబర్ 4-15 ఇది పాత నెంబరు ఈ యొక్క నంబర్ పై నా యొక్క పాత ఇల్లు ఉన్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు నా యొక్క పాత గృహము దాని యొక్క విస్తీర్ణం 950 గజాలు అని చెప్పడానికి సంతోషం వ్యక్తపరుస్తా ఉన్నాను భవిష్యత్తులో ఈ యొక్క పాత గృహాన్ని నా అమ్మానాన్నల పేరుపై వారి యొక్క జ్ఞాపకార్థం ఒక మినీ ఫంక్షన్ హాల్ కట్టడానికి నేను కర్నాటి మనోహర్ మరియు నాతో పాటు నా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ మరియు నా బిడ్డలు అల్లుళ్ళు అందరం కూడా కూర్చొని చర్చించడం జరిగింది మరియు ఆ యొక్క మెనీ ఫంక్షన్ హాల్ యొక్క నామకరణము మీ అందరి ముందు తెలియపరుస్తా ఉన్నాను ఆ యొక్క నామకరణము, చంద్ర సుఖ మినీ ఫంక్షన్ హాల్ అనే పేరుతో ఆ యొక్క మినీ ఫంక్షన్ హాలును నిర్మించడం కోసం నేను నాతో పాటు నా కొడుకు నా బిడ్డలు అల్లుళ్ళు మనవళ్లు మనవరాలు అందరం కూడా చర్చించుకుని ఒక నిర్ణయానికి రావడం జరిగింది అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు నా యొక్క కర్నాటి వంశం నా యొక్క కర్నాటి జాతి మా యొక్క కర్నాటి ఇంటి పేరుతో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నా పద్మశాలి జాతిలో నా నేత జాతిలో నా చేనేత జాతిలో కర్నాటి అనే యొక్క ఇంటి పేరుతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు ఈ యొక్క వేప చెట్టుకు ఉన్నటువంటి అమ్మవారిని అందరు కూడా దర్శించుకుని అమ్మవారి యొక్క దీవెనలు పొందాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, సదా మీ సేవలో కర్నాటి మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ అంటేనే కర్నాటి మనోహర్ మీ అందరికీ సుపరిచితుడు నా జాతి కోసం నా నేత కోసం నా చేనేత కోసం నా పద్మశాలి సమాజం కోసం బీసీ సమాజం కోసం, గౌరవ పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు గత రెండు సంవత్సరముల నుండి అన్నగారి వెంబడి వెన్నంటి ఉంటూ బీసీ సమాజానికి మన జాతికి సేవలందిస్తున్న అన్నగారికి చిరంజీవి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరచు మరొకసారి మీ అందరి సేవకుడు కర్నాటి మనోహర్, మరియు మా తండ్రిగారు స్వర్గీయ కర్నాటి చంద్రయ్య గారి స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ గారి స్వర్గీయ కర్నాటి కళావతి గారి స్వర్గీయ కర్నాటి లక్ష్మీనారాయణ గారి మరియు మా నాయనమ్మ కర్నాటి వెంకటమ్మ గారి స్వర్గస్తులైన నా అక్కలు నాబావలు వీరందరి యొక్క ఆశీస్సులతో వీరి అందరి యొక్క దీవెనలతో నేను ఈరోజు ఈ స్థితిలో ఉన్నాను అనడానికి కారణం నా అమ్మ సుక్కమ్మ నా తండ్రి చంద్రయ్య అందు గురించి చంద్ర సుఖ నిలయము అని నామకరణం చేయదలచాను

## బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మహిళ ఎస్సై నందిత.



ఓ కేసు విషయంలో డబ్బులు ఆశించడంతోపాటు, స్టేషన్లో అందరికీ వాటాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేసిన నందిత లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించిన బాధితుడు పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటుండగా నేరుగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

## స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్.



**మ హన్ న్యూస్ మే 21 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** తేదీ 21న మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కూన షాపూర్ నగర్ లోని వారి నివాసంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ శాస్త్ర ప్రణాళిక రంగాలలో మరియు ఐటి టెలి కమ్యూనికేషన్ రంగాల్లో భారతదేశంలో విప్లమాత్మక మార్పులను తీసుకువచ్చి భారత దేశ అభివృద్ధికి కృషి చేశారని అతి చిన్న వయసులో భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి అనేక రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్పూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న దాన్యం ఎంత తూకం వేసిన వరి ధాన్యం ఎంత అని అధికారులను అడిగి తెలుసుకున్నారు లారీల కొరత వల్ల దాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కథలాపూర్ మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు క్రీడాకారులకు వాలీబాల్ చెస్ కబడ్డీ పోటీలు నిర్వహించారు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్ ఎంఈఓ శ్రీనివాస్ పీడి ఉన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551